# Vigilance Awareness Week

## Eradicate Corruption - "Build a New India & A New Andhra Pradesh" – A Better Society

Organized by

## Consumer Club, KBN College

## 30th October, 2018

**30th October, 2018** : **Vigilance Awareness Week**
**Eradicate Corruption - "Build a New India & A New Andhra Pradesh" – A Better Society**

**RESOURCE PERSON** : **Sri G. Kalyan Kumar**
Assistant Director, Vigilance & Enforcement,
Andhra Pradesh.

As a part of Vigilance Awareness Week, an awareness programme was arranged to all Senior Intermediate students on 30th October, 2018. Sri G. Kalyan Kumar, Assistant Director, Vigilance & Enforcement, Andhra Pradesh was invited as the Resource Person for this programme. Resource Person enlightened the students about their responsibilities towards building of corruption free society. The evil of bribe in various government departments, transparency and answerability in public expenditure spent by the government, the encouragement of online transactions etc. were explained to the students. He also explained the students about the cause behind the constitution of a separate vigilance and enforcement department. The functioning of department in strengthening the consumer laws was discussed. The Director impressed the students by giving them a valuable opportunity to interact with him and clarify their doubts about various matters regarding vigilance and enforcement. Principal Dr. V. Narayana Rao, Vigilance Circle Inspector Sri K. Venkateswarlu, Director, Academic & Planning Sri P.L. Ramesh, Principal In-charge of Jr. College Sri T. Bhagya Kumar, and KBN College Consumer Club Co-ordinator Sri Vijayababu Tekkem were present on the occasion.

# Vigilance Awareness Week

## Eradicate Corruption - "Build a New India & A New Andhra Pradesh" – A Better Society

Organized by

## Consumer Club, KBN College

## 30th October, 2018




Speech by Dr. V. Narayana Rao, Principal




Talk by Sri K. Venkateswarlu, Vigilance Circle Inspector




Speech by Sri G. Kalyan Kumar, Assistant Director, Vigilance & Enforcement, AP



Students at the programme




Speech by Sri T. Vijaya Babu, Convenor, Consumer Club

# Paper Clippings

## అవినీతి రహిత సమాజం అందరి బాధ్యత

**వన్‌టౌన్, అక్టోబరు 30:** అవినీతి రహిత సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.కళ్యాణ్ కుమార్ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో కన్జ్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు అవినీతి రహితంగా ప్రజలకు సేవలందించే విధంగా చూడడం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రధాన బాధ్యత అన్నారు. దేశ సమగ్రత, అభివృద్ధికి విఘాతం కలిగించే అవినీతికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో




మాట్లాడుతున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏడీ కళ్యాణ్ కుమార్

విజిలెన్స్ సీఐ కె.వెంకటేశ్వర్లు, అకడమిక్ డైరెక్టర్ పీఎల్ రమేష్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, కన్జ్యూమర్ క్లబ్ కన్వీనర్ టి.విజయబాబు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 31 October 2018
https://epaper.andhrajyothy.com/c/33576457

## అవినీతి రహిత సమాజం అందరి లక్ష్యం కావాలి




మాట్లాడుతున్న జి కల్యాణ్ కుమార్



హాజరైన విద్యార్థులు

**వన్‌టౌన్, అక్టోబర్ 30 (ప్రభన్యూస్):** భారత దేశంలో అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఏపీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ జీ. కల్యాణ్ కుమార్ పిలుపునిచ్చారు. నగర పశ్చిమాన ఉన్న కెబియన్ కళాశాల కన్జ్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురష్కరించుకుని అవినీతి రహిత భారతదేశం అనే అంశంపై అవగాహన సదస్సును మంగళవారం కాలేజీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కల్యాణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో జరిగే అవినీతిలో అందరి బాధ్యత ఉందన్నారు. అవినీతికి పాల్పడటమే కాకుండా దానిని ప్రోత్సహించటం కూడా నేరమేనన్నారు. భారతదేశంలో ఎన్నో సహజవనరులు, విస్తృతమైన మానవ వనరులు ఉన్నప్పటికీ అనుకున్న లక్ష్యాలను సాధించటంలో విఫలమవ్వటానికి ప్రధాన కారణంగా అవినీతేనన్నారు. ప్రతి ఒక్కరూ అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. లంచం తీసుకోవటంతో పాటు ఇవ్వటం కూడా నేరమేనన్నారు. ప్రభుత్వ శాఖలు అవినీతి రహితంగా ప్రజలకు సేవలందించే విధంగా చూడటం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రధాన బాధ్యత అని చెప్పారు. అవినీతికి తావులేకుండా అధికారులతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా ఉండాలన్నారు. దేశ సమగ్రత, అభివృద్ధికి విఘాతం కలిగించే అవినీతికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. విజిలెన్స్ సీఐ కే. వేంకటేశ్వర్లు మాట్లాడుతూ యువశక్తి చాలా శక్తి వంతమైనదన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడే నవ సమాజం కోసం పాటుపడాలన్నారు. ప్రభుత్వ శాఖల ద్వారా పొందే సేవలను త్వరితగతిన పొందటానికి లేదా తమకు అనుకూలమైన రీతిలో అందుకోవటానికి అవినీతిని సాధనంగా చేసుకోవటం జరుగుతుందన్నారు. ఇది సమాజానికి కీడు చేసే అంశమన్నారు. దీనిపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ అవినీతిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. తమ చుట్టూ ఉన్న సమాజంలో ప్రచారం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో అకడమిక్ డైరక్టర్ పీఎల్. రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టీ. భాగ్యకుమార్, కన్జ్యూమర్ క్లబ్ కన్వీనర్ టి. విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Wed, 31 October 2018
epaper.prabhanews.com/c/33577459




## అవినీతి రహిత సమాజం అందరి బాధ్యత

దేశంలో అవినీతి రహిత సమాజాన్ని సృష్టించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కళ్యాణ్ కుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కన్జ్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో మంగళవారం మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలు అవినీతిరహితంగా ప్రజలకు సేవలందించే విధంగా చూడడం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రధాన బాధ్యత అన్నారు. ప్రజల సంక్షేమానికి అభ్యున్నతికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, వాటిద్వారా ప్రభుత్వ నిధులు ప్రజలకు చేరువవుతాయన్నారు. ప్రధానంగా ఆయా శాఖల పారదర్శకత జవాబుదారీతనం పెంపొందించేందుకు ఆన్‌లైన్ లావాదేవీలను పెంపొందించినట్లు తెలిపారు. ఆ దిశగా అందరూ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విజిలెన్స్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల ద్వారా పొందే సేవలను త్వరితగతిన పొందడానికి లేదా తమకు అనుకూలమైన రీతిలో అందుకోవడానికి అవినీతి సాధనంగా చేసుకోవడం జరుగుతుందన్నారు. ఇది సమాజానికి కీడు చేసే అంశమన్నారు. దీనిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీ.నారాయణరావు, అకాడమిక్ డైరెక్టర్ టి.ఎల్.రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, కన్జ్యూమర్ క్లబ్ కన్వీనర్ టి.అంజిబాబు పాల్గొన్నారు.

**ANDHRA PATRIKA**

# అవినీతిరహిత సమాజమే లక్ష్యం

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** అవినీతి రహిత సమాజాన్ని సృష్టించేందుకు అందరూ కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఏపీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.కల్యాణ్‌కుమార్ అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల, పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో వేర్వేరుగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు అవినీతి రహితంగా ప్రజలకు సేవలు అందించేలా చూడటమే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రధాన బాధ్యత అని చెప్పారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, వాటి ద్వారా ప్రభుత్వ నిధులు ప్రజలకు చేరువ అవుతున్నాయని అన్నారు. ఆ క్రమంలో ఎక్కడా అవినీతి చోటుచేసుకోకుండా అధికారులతో పాటు ప్రజలు కూడా బాధ్యత వహించాలని కోరారు. ఆయా శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ఆన్‌లైన్ లావాదేవీలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. అవినీతికి వ్యతిరేకంగా అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రభుత్వ శాఖల సేవలను త్వరితగతిన పొందడానికి అవినీతిని ప్రస్తుత అందరూ సాధనంగా చేసుకుంటున్నారని, ఆ తీరు మారాలని చెప్పారు. ఆన్‌లైన్ సేవలు వినియోగించుకుంటే అవినీతికి తావుండదని అన్నారు. కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.నాగేశ్వరరావు, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ వి.నారాయణరావు, టి.భాగ్యకుమార్, అకడమిక్ డైరెక్టర్ పీఎల్.రమేష్, కళాశాల కన్స్యూమర్ క్లబ్ కన్వీనర్ టి.విజయ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కల్యాణ్‌కుమార్

**EENADU**

# అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించండి

## విజిలెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కల్యాణ్‌కుమార్

**వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ):** అవినీతి నిర్మూలనకు విద్యార్థులు ప్రతిన బూనాలని ఏపీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీ కల్యాణ్‌కుమార్ సూచించారు. కేబీఎన్ కళాశాల కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. కల్యాణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేస్తున్న నిధుల్లో అవినీతికి తావులేకుండా ఉండేందుకు అధికారులతో పాటు ప్రజలు కూడా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు అవినీతి రహితంగా ప్రజలకు సేవలందించే విధంగా చూడటం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రధాన బాధ్యత అన్నారు. ప్రధానంగా ఆయా శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ఆన్‌లైన్ లావాదేవీలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. విజిలెన్స్ సీఐ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆన్‌లైన్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. సభ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ పీఎల్ రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టీ భాగ్యకుమార్, క్లబ్ కన్వీనర్ టీ విజయబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కల్యాణ్‌కుమార్


సాక్షి Wed, 31 October 2018
epaper.sakshi.com/c/33575997


# అవినీతి రహిత సమాజం అందరి బాధ్యత

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** అవినీతి రహిత సమాజాన్ని సృష్టించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరముందని ఏపీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.కల్యాణ్‌కుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కన్స్యూ మర్ క్లబ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని అవగాహన సదస్సును కళాశాల ప్రాంగణంలో మంగళ వారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ్‌కుమార్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలు అవినీతి రహితంగా ప్రజలకు సేవలందించే విధంగా చూడటం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రధాన బాధ్యత అన్నారు. ప్రజల సంక్షేమానికి, అభ్యున్నతికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల ద్వారా పొందే సేవలను త్వరగతిని పొందటానికి లేదా తమకు అనుకులమైన రీతిలో అందుకోవటానికి అవినీతిని సాధనంగా చేసుకోవటం జరుగుతుందన్నారు. ఇది సమాజానికి కీడు చేసే అంశం అన్నారు. లంచం తీసుకోవటం ఎంత నేరమో ఇవ్వటం కూడా అంతే నేరమని చెప్పారు. దీనిని విద్యార్థులు తమ చుట్టూ ఉన్న సమాజంలో ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ పీఎల్ రమేష్,, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టీ.భాగ్యకుమార్, కన్స్యూమర్ క్లబ్ కన్వీనర్ టి.విజయబాబు తదితరులు పాల్గొన్నారు.




**VISALAANDHRA**